దేవుడు
జీవితంలో మీ మేలు కోరే వారెవరో,
మీ కీడు కోరే వారెవరో
తెలుసుకునేందుకే అప్పుడప్పుడు మీకు
ప్రతికూల పరిస్థితులను కలిగిస్తాడు..
నమ్మడం కష్టమైన ఇదే నిజం..

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...

ఆదివారం, 11 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 61

# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో మోదీ



**అహ్మదాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీగుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌సోమ నాథ్ ఆలయంపై 1026లో తుర్కియే పాలకుడు గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.ఆలయ పునరుద్ధరణకు 75 ఏళ్లుసర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్‌'లో పేర్కొన్నారు.శౌర్య యాత్రసోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

# మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు



**హైదరాబాద్, జనవరి 10 :** తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురిం చడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. (శనివారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారాయన. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిది? అని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్.శ్వేతపత్రం విడుదల చేయాలి.'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలి. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోంది. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

**న్యూఢిల్లీ జనవరి 10:** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థికసాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. (శనివారం) న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ముఖ్యమైన అంశాలు:' తెలంగాణ ప్రభుత్వం తరఫున, నా తరఫున.. రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను.2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నాను.ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుంచి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది.రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము.విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను పరిమితుల నుంచి మినహాయించాలి. తెలం గాణలో ప్రస్తుతం 1000కి



పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశా లలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతుల తో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పా టు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము.కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము.ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది.దాదాపు రూ.1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి.తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము.

## గుజరాత్ ఎయిర్ పోర్ట్‌లో అమితాబ్ బచ్చన్‌కి తప్పిన ప్రమాదం



**గుజరాత్:** సూరత్ ఎయిర్ పోర్ట్‌లో బాలీవుడ్ మెగాస్టార్ అమితా బచ్చన్‌కు పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. సూరత్ విమానాశ్రయానికి అమితా బచ్చన్ చేరుకున్నప్పుడు, ఆయనను చూసేందుకు అభిమానులు ఒక్కసారిగా తరలివచ్చారు. ఆయన తన కారు వైపు వెళున్న సమయంలో కొంతమంది అభిమానులు అత్యుత్సాహంతో సెల్ఫీల కోసం ముందుకు దూసుకురావడంతో అక్కడ తోపులాట జరిగింది. జనాల ఒత్తిడితో ఎయిర్ పోర్ట్‌లోని ఒక భారీ అద్దం పగిలిపోయింది.ఈ సంఘటన జరిగే సమయానికి అమితా బచ్చన్ అద్దానికి సమీపంలో ఉన్నారు. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి, ఆయనను అప్రమత్తం చేసి సురక్షతంగా కారులోకి తరలించడంతో ప్రమా దం తప్పింది. ఒకవేళ ఆ అద్దం ఆయనపై పడి ఉంటే తీవ్రంగా గాయాలయ్యే అవకాశం ఉండేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనలో పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. అమితా బచ్చన్, తన స్నేహితుడు సునీల్ షాను కలవడానికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తమ అభిమాన హీరో ప్రమాదం నుంచి తప్పించుకున్న విషయం తెలిసి ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# ఇకపై సినిమా గోలకు నేను దూరమే



**హైదరాబాద్ :**సినిమా టికెట్ల ధరల పెంపు, చిత్ర పరిశ్రమ వ్యవహారాలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రభాస్ నటించిన "ది రాజాసాబు సినిమా టికెట్ల ధరల పెంపు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన స్పందించారు. ఇకపై సినిమా పరిశ్రమకు సంబంధించిన ఏ విషయంలోనూ తాను జోక్యం చేసుకోనని, ధరల పెంపునకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.ధరల పెంపుపై హైకోర్టు సీరియస్ రాజాసాబ్ సినిమా టికెట్ల ధరలను పెంచుకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఉత్తర్వులు ఎలా ఇచ్చారని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మంత్రులు ఒకవైపు ధరలు పెంచమని చెబుతుంటే, అధికారులు వెనుక నుంచి మెమోలు జారీ చేయడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ న్యాయపరమైన వివాదం చర్చనీయాంశంగా మారిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఆ చేదు జ్ఞాపకమే కారణం సినిమా ఇండస్ట్రీకి తాను ఎందుకు దూరంగా ఉండాలనుకుంటున్నారో మంత్రి వివరిస్తూ పాత సంఘటనలను గుర్తు చేసుకున్నారు. "పుష్ప-2" సినిమా విడుదల సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆయన అన్నారు. ఆ వేడుకకు అనుమతి ఇచ్చినందుకు తాను ఇప్పటికీ బాధపడుతున్నానని, ఆ ఘటనలో గాయపడిన వారికి తన సొంత డబ్బులతో వైద్యం చేయించానని తెలిపారు. ఆ చేదు అనుభవం తర్వాతే సినిమా ఇండస్ట్రీ గొడవల్లోకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం




రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందనౌపారిశుధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించౌఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు.గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలనౌ ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు.

# చలి తీవ్రతకు వణుకుతున్న ఢిల్లీ

**ఢిల్లీ :** చలి తీవ్రతకు దేశ రాజధాని ఢిల్లీ గజగజ వణికిపోతోంది. ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయిశనివారం ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. ఇప్పటి వరకూ ఈ సీజన్‌లో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రతలు అని భారత వాతావరణ శాఖ తెలిపింది.నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సీజన్ సగటు కంటే 2.7 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 4.2 డిగ్రీల సెల్సియస్, పాలంలో 4.5 డిగ్రీల సెల్సియస్, లోధి రోడ్డులో 4.7 డిగ్రీల సెల్సియస్, రిడ్జ్‌లో 5.3 డిగ్రీల సెల్సియస్, అయానగర్‌లో 4.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతకు నగరవాసులు వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.విమాన రాకపోకలపై ప్రభావం.మరికొన్నింటిని దారి మళ్లించారు.వెరీ పూర్ కేటగిరీలో గాలి నాణ్యత.ఢిల్లీలో గాలి నాణ్యత వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శనివారం ఉదయం నగరంలో గాలి నాణ్యత సూచిక 358గా నమోదైంది. నెహ్రూ నగర్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 426గా, ఆనంద్ విహార్‌లో 422, వివేక్ విహార్‌లో 408, సిరిఫోర్ట్‌లో 404గా గాలి నాణ్యత నమోదైంది. పట్పర్‌గంజ్ (400), ద్వారకా సెక్టార్-8లో (399), ఓఖ్లా ఫేజ్-2లో (398), జేఎల్ఎన్ స్టేడియంలో (394), ఆర్కేపురం, చాందినీ చౌక్ వద్ద (390), రోహిణిలో (372), పంజాబీ బాఘ్, ముంద్కాలో 368, అశోక్ విహార్ ప్రాంతంలో 359, బావనాలో 346, ఆయా నగర్‌లో 344, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు టర్మినల్-3 వద్ద (325), అలీపూర్ ప్రాంతంలో 302గా గాలి నాణ్యత సూచిక నమోదైంది.

# స్వదేశీ వస్తువులను మాతృభాషను ప్రజలు ప్రోత్సహించాలి



**న్యూ ఢిల్లీ :**స్వదేశీ వస్తువులకు, మాతృభాషకు ఉన్న ఔన్నత్యాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ మరోసారి నొక్కిచెప్పారు. ప్రజలు స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని, అలాగే ఇంట్లో మాతృభాషలోనే మాట్లాడాలని కోరారు. మనం ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే, ఆత్మనిర్భర్ ఏకైక మార్గమని అన్నారు. అయితే దాన్ని విజయవంతం చేయాడానికి ఏకైక మార్గం స్వదేశీ తెలిపారు. 2047 నాటికి భారత్? అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని, స్వదేశీ వస్తువులను తయారు చేయడానికి వ్యాపారులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం రాజస్థాన్ జోధ్?పుర్?లో జరిగిన మహేశ్వరి గ్లోబల్ కన్వెన్షన్‌లో ఆయన ప్రసంగించారు."మనం అన్ని రకాల భాషలను నేర్చుకోవాలి, ఇది పురోగతికి అవసరం. కానీ మనం మన మాతృభాషను మర్చిపోకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలి. భారత సంస్కృతి, చరిత్ర గురించి వారికి తెలియజేయాలి. మాతృభాషతో పాటు అన్ని భాషలను నేర్చుకోవాలి. మహేశ్వరి సమాజానికి చెందిన దాతల జాబితా చాలా పెద్దది. దేశానికి అవసరమైనప్పుడల్లా దోహదపడిన సమాజం. వారు ఉద్యోగ అన్వేషకులు కాదు, ఉద్యోగ సృష్టికర్తలు. స్వాతంత్ర్యం తర్వాత రామాలయ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన మొదటి ఇద్దరు సోదరులు మహేశ్వరులు అనే వాస్తవం నుంచి సాంస్కృతిక పునరుజ్జీవనానికి వారి సహకారం ప్రాముఖ్యతను అంచనా వేయవచ్చు."

# ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం

**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**మెదక్ జనరి 10 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలిసంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చాలా మంది ప్రజలు తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ అవకాశాన్ని దొంగలు ఆసరాగా చేసుకునే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రజలకు సూచించారు. ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఊరికి వెళ్లే ముందు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని, రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.దొంగతనాల నివారణకు పోలీస్ శాఖ సూచనలుఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా లేదా కవరుతో కప్పి ఉంచాలి. మెయిన్ డోర్‌ను లోపల నుంచి లాక్ చేసి, పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.ఊరు వెళ్లేముందు బంగారు, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను బీరువాలో ఉంచకూడదు. బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక సమాచారం ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలను ఇంట్లో కప్‌బోర్డులు లేదా సులభంగా దొరికే ప్రదేశాల్లో ఉంచకూడదు.ఊరికి వెళ్లే ముందు ఇంటి పక్కనవారికి మరియు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. అలా చేస్తే గస్తీ సమయంలో ఇంటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఇంట్లోని ఏదైనా ఒక గదిలో లైట్ వెలుగుతూనే ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పద లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరుగుతూ కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.మొబైల్‌కు నోటిఫికేషన్ వచ్చే విధంగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులూ కవర్ అయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిది.? చుట్టూ పక్కల వారిని ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి. ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి.ఇంట్లో లేదా వృద్ధులు ఉన్నప్పుడు అపరిచితులు సమాచారం కావాల ంటూవస్తే నమ్మవద్దని వారికి ముందుగా అవగాహన కల్పించాలి.

# జూదం హెడ్ అండ్ టెయిల్ ఆడుతున్న ఆరుగురు అరెస్ట్ నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం జనవరి 10 మెదక్ టుడే న్యూస్**
శనివారం రోజు నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు, ఆదేశాల ప్రకారం, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి బృందం మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం, కోత్తపల్లి గ్రామ శివారు పరిధిలోని అనంతపద్మనాభస్వామి దేవాలయం సమీపంలో అక్రమంగా హెడ్ అండ్ టెయిల్ జూదం ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. వారు అరిగెల్ల చిన్ని, బందెల గోపాల్, ఉప్పరి వీరేశం, ఉప్పరి రమేష్, సాలె రాములు, నాగజోలా రమేష్.నిందితుల నుండి రూ.31,433- నగదు మరియు 05 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు మరియు నిందితులను పాపన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి తదుపరి దర్యాప్తు మరియు చట్టపరమైన చర్యల నిమిత్తం అప్పగించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, మాట్లాడుతూ,జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జూదం, పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో తప్పుదారులను ఎంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు.

# చేగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చేగుంట జనవరి 10 మెదక్ టుడే న్యూస్**చేగుంట మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నేతృత్వంలో మొదటగా మార్కండేయ స్వామికి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లకు ఘనంగా శాలువాతో సత్కరించారు మరియు మండల అధ్యక్షలకు ఘనంగా జయరాములు ను సత్కరించారు వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా అంతా చేగుంట లోనే ఉన్నట్టు కనిపిస్తున్నదని వారు అన్నారు పద్మశాలీలందరూ ఐక్యంగా ఉండాలని పద్మశాలీలను స్థానిక ఎన్నికలలో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం మెదక్ జిల్లా నలు మూలల నుండి వచ్చిన అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

# చేగుంట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు






**చేగుంట జనవరి 10 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలో హనుమంతరావు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంది మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. మనకు భగీరథుడు తపస్సు చేస్తే దివి నుండి భూమికి నీరు వచ్చింది నిజమైన భగీరథుడు మన మైనంపల్లి హనుమంతరావు ఎందుకంటే 20 సంవత్సరాల క్రితం మన చేగుంటలో నీటి సమస్య చాలా ఉండేది మైనంపల్లి హనుమంతరావు వందల బోర్లు వేసి వందల ట్యాంకర్లతో నీటి దాహం తీర్చిన ఘనత మన మైనంపల్లి హనుమంతరావు అని అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ,ఏఎంసి డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా క్యాలెండర్ ఆవిష్కరణ



**మెదక్ జనవరి 10 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** రాబోయే మెదక్ మున్సిపల్ ఎలక్షన్లలో బీజేపీ గెలుపే లక్ష్యంగా తీసుకొని బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మరియు పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలోబీజేపీ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో లోకేష్ ఆంజనేయులు సంగీత బబ్లు సాయి చరణ్ సన్నీ ఆమ్లం సాయి కళ్యాణ్ శశాంక్ బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు

# పోలంపల్లి గ్రామంలో బోరు మోటర్ లు మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్





**చేగుంట జనవరి 10 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ 7వ వార్డ్ మెశీ బర్ గరిగే మంజుల యాదగిరి వాళ్ల వార్డులో బోరు మోటర్ కరాబ్ అయింద ని సర్పంచ్కి చెప్పగానే వారు తొందరగా స్పందించి కొత్త మోటర్ బిగించి ఏడవ వార్డ్ సభ్యురాలు మంజుల యాదగిరి చేతుల మీదుగా తాగునీటి ఇబ్బందులు తీర్చడం జరిగింది.వార్డు ప్రజలు సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మ స్వామి ఉపస ర్పంచ్ సత్య గౌడ్ వార్డు మెంబరు గరిగే మంజుల యాదగిరి వార్డు ప్రజలు పాల్గొనడం జరిగినది

# రెండున్నర లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



**పటాన్చెరు జనవరి :10 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చెన్ బసప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శనివారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో బసప్ప కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో
సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నర్సింలు, రాజన్ సింగ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట మండలంలో ప్రజావాణికి హాజరుకానున్న కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జనవరి 10 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం అబశ్రీశ్రీ నిర్వహించే ప్రజావాణి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం తోపాటు మండల స్థాయిలో తాహాసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయంలో కూడా నిర్వహించడం జరుగుతుందిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి అంటేనే ప్రజలు నేరుగా అధికారులకు అందుబాటులో ఉండడం ,ప్రజల సమస్యల్ని అధికారులు విన్నవించడం వాటి పరిష్కారాన్ని సూచించడం. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచన తో జిల్లా కేంద్రంతో పాటు స్థానిక మండల తహసిల్ ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ఈ సోమవారం నుండి ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు.జనవరి .12ఈ సోమవారం రోజున కలెక్టర్ స్వయంగా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో హాజరుకానున్నారు.ప్రజల దూర బారాల్ని తగ్గించడం, ప్రజల సమయాన్ని వృధా చేయకుండా, ప్రయాణ బత్యాలని వృధా చేయకుండా ఉండేందుకు ఒక వినూత్నమైన ఆలోచన చేయడం జరిగిందని దాన్ని ప్రతిష్టపరిచేందుకు ప్రతి వారం కలెక్టర్ కూడా ఒక్కొక్క మండల కేంద్రంలో పాల్గొంటారని,సోమవారం నుంచి ఆయా మండల కేంద్రాల్లోని ప్రజలందరూ తహసిల్ , ఎంపీడీవో కార్యాలయలలో సమస్యల ఫిర్యాదులను అధికారులకు తెలుపవచ్చన్నారు .అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సంక్రాంతికి ఇంటికి వెళ్లేవారికి షాక్ - జేబులు ఖాళీ చేస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్




**హైదరాబాద్ :** సంక్రాంతి పండగ రద్దీని ప్రైవేటు బస్సు ఆపరేటర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇష్టారాజ్యంగా ఛార్జీలు పెంచేస్తున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం వంటి నగరాలకు వెళ్లే రైళ్లలో, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు అయిపోయాయి. దక్షణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను, ప్రత్యేక బస్సులను ప్రకటించడంలో జాప్యం చేయడంతో ప్రజలు ప్రైవేట్ బాటపట్టారు. ఈ పరిస్థితుల్ని ప్రైవేటు ఆపరేటర్లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ముఖ్యంగా 10,11వ తేదీల్లో ప్రైవేట్ ట్రావెల్స్?కు భారీ డిమాండ్ నెలకొంది. ఆ తర్వాత రోజుల్లోనూ డిమాండ్ భారీగానే ఉంది. రెండు రోజుల్లో ఎక్కువ మంది ప్రయాణాలు . దీంతో ప్రైవేటు బస్సుల ఆపరేటర్లు అమాంతం ఛార్జీలను పెంచేస్తున్నారు.

రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు : ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లోనూ అదనపు ఛార్జీలు ఉంటున్నా గరిష్టంగా 50 శాతానికి మించడం లేదు. ప్రైవేటు బస్సుల యజమానులు మాత్రం రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారు. హైదరాబాద్-విశాఖపట్నం రూట్?లో ఆర్టీసీలో టికెట్ ధర రూ.1889 ఉంటే అదే ప్రైవేటులో రూ.5 వేల నుంచి రూ.5.998ల వరకు ఉంది. అదే ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.6.988 వరకు పలుకుతుంది. హైదరాబాద్-రాజమహేంద్రవరం ఆర్టీసీ సూపర్ లగ్జరీలో రూ.1,082 ఉంటే ఆర్టీసీ స్లీపర్?లో రూ. 2,888 చార్జీ వసూలు చేస్తున్నారు. ఇక ప్రైవేట్ స్లీపర్?లో మాత్రం ధర రూ.5,990లు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ - విజయవాడ రూట్?లో ఆర్టీసీలో సీటర్ టికెట్ రూ.440లుగా ఉంది. ప్రైవేట్?లో మాత్రం రూ.1,750 నుంచి రూ.1,799 వరకు పలుకుతుంది. ఇక స్లీపర్?లో బెర్త్ కావాలంటే సౌకర్యాన్ని బట్టి రూ.3,500- 5999గా నిర్ణయించారు. హైదరాబాద్-బెంగళూరు రూట్?లో ఆర్టీసీ స్లీపర్ బస్సు టికెట్ రూ.1,206 ఉంటే అదే ప్రైవేట్ బస్సుల్లో ఒక్కో బెర్త్?కు ఆపరేటర్?ను బట్టి రూ.2,799 నుంచి రూ.6,899 వరకు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు బస్సుల్లో ఛార్జీలను ఇష్టారాజ్యంగా పెంచుతున్నా రవాణాశాఖ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు 5,432 బస్సులు, ఏపీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 1000 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. మహాత్మాగాంధీ బస్ స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్, సీబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్, ఎల్బీ నగర్, ఆరాంఘర్, లింగంపల్లి, చందానగర్, ఇసీఐయల్, కేపీహెచ్?బీ, ఎస్ఆర్? నగర్, అమీర్ పేట, టెలిఫోన్ భవన్, దిల్?సుఖ్?నగర్ పాయింట్లతో పాటు జంట నగరాలలోని వివిధ శివారు కాలనీలలో నివసించే వారికి సమీపంలోని ముఖ్యమైన పాయింట్ల నుంచి నడపడానికి ఏర్పాట్లు చేశామని ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. బస్సుల ఆపరేషన్ పర్యవేక్షంచుటకు ప్రత్యేక అధికారులను, ఉద్యోగులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత తిరిగి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనపు బస్సులకు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు టీజీఎస్ఆర్టీసీ వెల్లడించింది.సుమారు 9 లక్షల వరకు తరలివెళ్లినట్లు అంచనా : దక్షణ మధ్య రైల్వే సంక్రాంతి పండుగ సందర్భంగా 160 ప్రత్యేక రైళ్లను నడిపిస్తుంది. హైదరాబాద్? నగరంలోని సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి, చెర్లపల్లి రైల్వే స్టేషన్ ల నుంచి ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు దక్షణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. అయినప్పటికీ రైళ్లు సరిపోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో భారీగా ప్రయాణికుల రద్దీ నెలకొంది.నేటి నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో ప్రయాణికులు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రద్దీకీ అనుగుణంగా మరిన్ని ప్రత్యేక రైళ్లను పెంచనున్నట్లు అధికారులు తెలిపారు. ఇక టోల్ గేట్ల వద్ద సైతం ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిపోతుంది. సొంత వాహనాల్లో తరలివెళ్లే ప్రయాణికులతో జాతీయ రహదారులు, టోల్ గేట్లలో భారీగా రద్దీ నెలకొంది. గత సంక్రాంతి పండుగకు సుమారు 9 లక్షల వరకు తరలివెళ్లినట్లు రహదారుల శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది పండుగకు వెళ్లే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు రోడ్లు భవనాల శాఖ అధికారులు తెలిపారు.

## కిష్టారెడ్డిపేటను వెంటనే జీహెచ్ఎంసీ డివిజన్‌గా ప్రకటించాలి: మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**?అమీన్‌పూర్, జనవరి :10 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పరిపాలన వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన డివిజన్ల విభజనలో అమీన్‌పూర్ మున్సిపాలిటీకి తీవ్ర అన్యాయం జరిగిందని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆరోపించారు. శనివారం కిష్టారెడ్డిపేటలో అఖిలపక్ష బృందం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆయన పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు:?అసంబద్ధ విభజన: సుమారు 1,20,000 ఓటర్లు కలిగిన అమీన్‌పూర్ మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే కేటాయించడం ప్రజలను వంచించడమే.?పక్షపాత వైఖరి: జీహెచ్ఎంసీ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో 20 వేల ఓటర్లు ఉన్న చోట కూడా ఒక డివిజన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఇక్కడ లక్షకు పైగా జనాభా ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు.? అమీన్‌పూర్ మండల పరిధిలోని పాత గ్రామాలన్నింటినీ కలుపుతూ, కిష్టారెడ్డిపేటను కేంద్రంగా చేసుకొని వెంటనే నూతన డివిజన్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించి కిష్టారెడ్డిపేట డివిజన్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో ప్రజల పక్షన నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.?పరిపాలన సౌలభ్యం పేరుతో ప్రజలకు అన్యాయం చేయవద్దని, డివిజన్ల ఏర్పాటులో సమన్యాయం పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## మారుతి నగర్‌లో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన దండు నిర్మల రమేష్ యాదవ్**
**సంప్రదాయాల ను కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకం,**





**అమీన్ పూర్ జనవరి: 10 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో బీరంగూడ జీహెచ్ఎంసీ పరిధిలోని 270వ వార్డు మారుతి నగర్ కాలనీలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ వంశీ ప్రియా రెడ్డి సమక్షంలో జరిగిన ఈ పోటీల్లో కాలనీకి చెందిన మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సృజనాత్మకతతో రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, శివాలయ ధర్మకర్త దండు నిర్మల రమేష్ యాదవ్ హాజరై, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి గెలుచుకున్న విజేతకు రూ. 3,000 నగదు బహుమతిని స్పాన్సర్ చేయడం విశేషం.సంస్కృతికి ప్రతిబింబం:ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళలు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ముఖ్యంగా పండుగ వేళ ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల భావితరాలకు మన ఆచారాలు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి టెంపుల్ బీరంగూడ చైర్మన్ సుధాకర్ యాదవ్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, కృష్ణ, కాలనీ ప్రెసిడెంట్ వంశీ ప్రియ రెడ్డి,కాలనీ పెద్దలు రామ్ రెడ్డి, బ్రహ్మం, ప్రభాకర్ చారి పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## కిష్టారెడ్డిపేట డివిజన్ ఏర్పాటు చేయాల్సిందే

- డివిజన్ల ఏర్పాటులో సమన్యాయం పాటించండి
- పరిపాలన వికేంద్రీకరణ పేరుతో ప్రజలకు అన్యాయం చేయొద్దు
- అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్





**అమీన్పూర్ జనవరి: 10 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పరిపాలన వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టిన నూతన డివిజన్ల విభజనలో అమీన్పూర్ మున్సిపాలిటీకి తీవ్ర అన్యాయం చేసిందని.. 1,20,000 ఓటర్లు కలిగిన మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేసిందని.. అమీన్పూర్ మండల పరిధిలోని పాత గ్రామాలతో కలిపి కిష్టారెడ్డిపేట పేరుతో వెంటనే నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్ష బృందం ఆధ్వర్యంలో కృష్ణారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలకు ఆయన మద్దతు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో పలు చోట్ల 20 వేల ఓట్లకు సైతం డివిజన్ ఏర్పాటు చేశారని.. అమీన్పూర్ అంశంలో ఇదే విధానాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయకపోతే తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

**మెదక్ జనవరి 10 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని బాలల సదనాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి పిల్లల సౌకర్యాలు, విద్య, పోషకాహారం వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు వారికి అందిస్తున్న మెను నిత్యావసర వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల వారి సంక్షమం, ఉన్నత భవిష్యత్తుకు ఆసక్తిని, గమనించి అబశ్రీశ్రీ వారి అభివృద్ధికి చేదోడున అందించాలని సూచించారు. బాల సదన్‌లలో నివాసం, విద్య, ఆహార పదార్థాలు నిత్యవసర వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిపారు. వారి సమస్యలు, అవసరాలుతెలుసుకొని, .బాధ్యతతో చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలల సదనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సృజనలక్ష్మ నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

**- ప్రారంభించిన అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్**





**? అమీన్ పూర్ జనవరి: 10 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా బీరంగూడ డివిజన్ పరిధిలోని సృజనలక్ష్మ నగర్ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. కాలనీ సంక్షమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.?ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నందారం నరసింహా గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు వారి అతిపెద్ద పండుగైన సంక్రాంతి విశిష్టతను చాటిచెప్పేలా ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. కాలనీ వాసులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షమ సంఘం ప్రతినిధులు, గ్రీన్ మెడల్స్ కాలనీ వాసుడు రఘుపతి రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంకర్ రెడ్డి, లక్ష్మరెడ్డి, నందారం శ్రీను(ఎన్ ఎన్ జి)యువసేన నాయకులు, కాలనీ మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా కొర్వి పల్లి ముద్దుబిడ్డ మైనంపల్లి హనుమంతరావు  జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి

**- 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు నాయకులు కార్యకర్తలు  అభిమానులు**
**ప్రజలకు నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు సేవ చేస్తా**
**300 కార్లతో భారీ ర్యాలీగా జన్మదిన వేడుకలకు బయలుదేరిన అభిమానులు**
**- మెదక్ ప్రజానీకానికి  భరోసా ఇచ్చిన మహానేత**
**- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి**
**- ప్రజాసేవలో నాయకుడిగా ప్రత్యేక ముద్ర**
**- మెదక్ ప్రజలతో మైనంపల్లి కుటుంబానికి విడదీయలేని బంధం**
**- భారీ బహిరంగ సభను తలపించేలా అంగరంగ వైభవంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు**
**- మనసున్న మహానేత  మైనంపల్లి పేద ప్రజలకు ఎల్లవేళలా అండదండ**
**- పిలిస్తే పలుకుతా వస్తే ఆదరిస్తా**











**మెదక్ జిల్లా చిన్న శంకన్నపేట మండలం జనవరి 10 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**మెదక్ జిల్లా ప్రజా నేతకు  ఘనంగా కొర్వి పల్లి ముద్దుబిడ్డ మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు  కొరివిపల్లి దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు  రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచ యం అక్కర్లేని ప్రజా నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆయన చేసిన సేవలు ప్రజలు ఏనాటికి మర్చిపోలేనివి ఆయన మాట్లాడుతూ ప్రజలకు నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు సేవ చేస్తా అన్నారు  తన జన్మదిన వేడుకలకు గ్రామాల నుండి పట్టణాల నుండి తరలివచ్చిన భారీ జనం యువలోకం అభిమా నులు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పట్టణం నుండి 300 కార్లతో భారీ ర్యాలీగా జన్మదిన వేడుకలకు బయలుదేరిన అభిమానులు ప్రజల సమస్య నా సమస్య అని చెప్పగానే చెప్పారు మెదక్ ప్రజలకు నాటి కాలం నుండి చేసిన సేవలు అందులో భాగంగా ఉచిత వాటర్ సరఫరా పాఠశాలలో ప్లేట్ల పంపిణీ గ్రామాల్లో దేవాలయాలకు అందించిన సేవలు ఇలా అనేక రకాలుగా సేవలందిస్తూ మెదక్ ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహా నాయకుడు  బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల కు ప్రజాక్షత్రంలో అందుబాటులో  అంటూ తన వంతు సహాయ సహకారలు ఎల్లవేళలా అందిస్తూ  గతంలో మెదక్ ఎమ్మెల్యే కూడా పనిచేశారు ప్రజాసేవలో నాయకుడిగా ప్రత్యేక ముద్ర మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా ప్రాంతాల్లో  కరోనా కష్ట కాలం లో పేదల ప్రజానీకానికి  కష్టకాలంలో  ఆదుకున్న ప్రజా హృద య నేత ఎన్నో రక్తదాన శిబిరాలు పండుగల సందర్భంగా పేదల కు అన్నదాన కార్యక్రమాలు  మెదక్ ప్రజలతో మైనంపల్లి కుటుం బానికి విడదీయలేని బంధం ఆనాటి కాలం నుండి నేటి వరకు మైనంపల్లి కుటుంబం ప్రజలకు అన్నివేళలా సేవలందిస్తూనే ఉంది   ఆ నమ్మకం ప్రేమాభిమానంతో మరోసారి ప్రజలు ఆశీర్వదించారు  మనసున్న మహానేత మైనంపల్లి పేద ప్రజలకు ఎల్లవేళలా అండదండ పల్లె పట్టణమని తేడా లేకుండా ప్రజాసేవ కోసం పరితపించిపోయే ప్రజా నాయకుడు   అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తామన్నారు  పిలిస్తే పలుకుతా వస్తే ఆదరిస్తా ప్రజలు రకరకాల సమస్యలు వచ్చినప్పుడు తన వంతు సహకా రం అందరికీ అన్నివేళలా దొరుకుతుందని భరోసా కల్పించిన అభ్యుదయనేత  ప్రజల పక్షన ఎల్లవేళలా పోరాడుతా  ప్రజాభివృ ద్ధికి పాటుపడుతున్నాను  జన్మదిన వేడుకలు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆవుల రాజిరెడ్డి సర్పంచ్ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్వేతా కిరణ్ గౌడ్ మెదక్ జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ పాపన్నపేట్ మెదక్ హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి శంకర్ లక్కర్ శ్రీనివాస్ జిల్లా నాయకులు బాలకిషన్ రావ్ సేరి మహేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాజీ కౌన్సిలర్ వివిధ మండలాల అధ్యక్షులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎం ఎస్ ఎస్ ఓ కార్యకర్తలు పాల్గొన్నారు

# న్యూ కియా సెల్టోస్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హరీష్ రావు, సింధు ఆదర్శ్ రెడ్డి







**రామచంద్రపురం జనవరి: 10 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా  పటాన్‌చెరు నియోజకవర్గం, రామచంద్రా పురం డివిజన్ పరిధిలోని ఆటోమోటివ్ కియా షోరూమ్ లో నిర్వహించిన న్యూ కియా సెల్టోస్ కార్ లాంచ్ కార్యక్రమానికి గౌరవనీయులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే  టి. హరీష్ రావు  ముఖ్య అతిథిగా, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు  మాట్లాడుతూ, ఆధునిక టెక్నాలజీ, అత్యుత్తమ భద్రతా ప్రమాణాలు మరియు ఆకర్షణీయమైన డిజైన్‌తో న్యూ కియా సెల్టోస్ వినియోగదారులకు మెరుగైన డ్రైవింగ్ అనుభూతిని అందిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి  మాట్లాడుతూ, రామచంద్రాపురం ప్రాంతంలో ఆటోమోటివ్ కియా వంటి ప్రతిష్టాత్మక షోరూమ్‌లు ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్స్ బాశేటి కృష్ణ, కొల్లూరు చంద్రకళ  గోపాల్,  నవనీత జగదీష్, కాటా రాజేష్ గౌడ్, గోవింద్,తో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటోమోటివ్ కియా యాజమాన్యం, కియా కస్టమర్లు మరియు వాహన ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బహుమతి మేడ్ ఇన్ ముల్కనూరు



నువ్వేమో ఎర్రగా బుర్రగా దొర జాంపండులా ఉన్నావ్. పైగా ఇంటర్. మేడమ్, సార్ అని నైస్‌గా, తియ్యగా మాట్లాడుతున్నావు. మా ఇంట్లో చిలకలు, గండుచీమలు ఉన్నాయి. ఏ చిలకో జామపండును చిలక్కొట్టొచ్చు. రోజూ బెల్లంముక్కను చూస్తూ ఉంటే.. ఏ చీమకైనా చప్పరించాలనిపిస్తుంది. నీ మంచికే చెప్తున్నాను. వేరే ఇల్లు చూస్కో"..
మరో మాటకి తావివ్వకుండా లోపలికి వెళ్లిపోయింది యజమానురాలు. "ముసలోళ్లతో వేగేకంటే ఇలాంటి వాళ్లని పెట్టుకుంటే బావుంటుంది కదా" అన్నాడు కిరణ్.
"ఎవరికి బావుండేది? మీకా? మీకు బాగానే ఉంటుంది. ఉప్పూకారం తినేవాళ్లం. నా జాగ్రత్తలో నేను ఉండాలి కదా" కూతుర్ని చూసి పొదుపుగా సమాధానం ఇచ్చింది.
"అయినా ఇప్పుడు నీపేరు మంగతాయారు కాదు కదమ్మా! 'మ్యాగీ' అని మార్చుకున్నావు కదా. ఆ ఆంటీని పనిలో పెట్టుకుంటే ఏమవుతుంది?" అమాయకంగా అడిగింది గాయత్రి.
"ఆ.. ఏదో రోజు కొంప కొల్లేరవుతుంది. నువ్వు దాన్ని ఆంటీ అంటావ్. అది నిన్ను స్వీటీ అంటుంది. నువ్వు, మీ నాన్నా కలిసి దాన్ని పిలుస్తున్నారో, నన్ను పిలుస్తున్నారో తెలీక చావాలి.. ఖర్మ! దాని పేరు, నాపేరు ఒక్కటే అని తెలిస్తే దానికి చులకనైపోనూ?" మూతి ముడిచింది మంగతాయారు.. అలియాస్ మ్యాగీ.వారం తిరక్కముందే పెంటమ్మని పనిలో పెట్టుకుంది మ్యాగీ. శూర్పణకకి చెల్లిలా, తాటకికి తల్లిలా ఉండే పనిమనిషి కోసం పనికట్టుకుని ప్రయత్నించినా ఫలితంలేక.. చివరికి కారు నలుపులో ఉన్న నలభైఐదేళ్ల పెంటమ్మతో సరిపెట్టుకుంది. అదికూడా చేసుకునే ఓపిక సన్నగిల్లి రాజీపడింది. అయినా ఎప్పుడూ పెంటమ్మని విసుక్కోవడం, కసురుకోవటమే. ఆ అవమానం భరించలేక పని మానెయ్యాలనుకుంది పెంటమ్మ. అదే విషయాన్ని ఆ ఇంటి వాచ్‌మన్ రామయ్యకి చెప్పుకొని బాధపడింది. రామయ్య చెప్పిన ఓదార్పు మాటల్లోని నిజాన్ని గ్రహించిన పెంటమ్మ మనసు మార్చుకొని, ఆ ఇంటిలో స్థిర పడిపోయింది."అక్కా! మ్యాగక్కా.." చాకలి నాగమణి పిలుపుకి బయటికి వచ్చింది మంగతాయారు.ఎందుకు పిలిచిందో కూడా వినకుండా, ఆమెపైన విరుచుకుపడింది."ఏయ్.. నన్ను 'అక్కా!' అని పిలవొద్దన్నానా? 'మేడమ్' అని పిలువ్. లేకపోతే పని మానేసి వెళ్లిపో" హెచ్చరించింది మంగతాయారు."సెమించండమ్మా! ఏంసేసేది? మేము సిత్తూరోళ్లం. ఇట్లే పిల్సుకోవటం మాకు వాడిక. ఒక్క తూరిగా మార్సుకునే దానికి శానా కట్టం కదా.. మ్యాడమ్. ఇంకోతూరి అట్టా పిల్సను. సరేగానీ.. గుడ్డలేస్తే బకిట్లో నాన బెట్టుకుంటాను మ్యాడమ్" వివరణ, క్షమాపణ, పిలిచిన పని అన్నీకలిపి చెప్పింది నాగమణి. మంగతాయారు కొరకొరా చూస్తూ, బట్టల కోసం లోపలికెళ్లింది.ఆదివారం. ఇంటివెనుక దుప్పట్లను ఉతుకుతోంది నాగమణి. వంగి దుప్పట్లను బండకేసి కొడుతోంది. ఆమెకు ఎదురుగా కొద్ది దూరంలో రామయ్య, కిరణ్ మొక్కల పనిలో నిమగ్నమై ఉన్నారు. వంటగదిలోంచి ఆదృశ్యం చూసిన మంగతాయారు. విసురుగా నాగమణి దగ్గరకొచ్చింది.
"రోజంతా ఇక్కడే టైమ్‌పాస్ చేస్తావా? ఆ పని ఆపి, ముందు వాషింగ్ మిషిన్లో ఉన్న బట్టల సంగతి చూడు. పో" కోపంగా అరిచింది.
పిడుగుపడ్డట్టు భయపడ్డ నాగమణి క్షణంలో
అక్కడినుంచి వెళ్లిపోయింది."ఆ పని రామయ్య చూసుకుంటాడు. మీరు లోపలికి నడవండి" కిరణ్ వైపు ఉరిమిచూసింది మంగతాయారు. భార్య స్వరంలోని తేడాని గుర్తించిన కిరణ్ మౌనంగా లోపలికెళ్లి పోయాడు.మంగతాయారుకి అకారణంగా ఎందుకు కోపం వచ్చిందో, చేస్తున్న పని మాన్పించి ఎందుకు వెళ్లగొట్టిందో నాగమణికి, కిరణ్‌కి అర్థంకాలేదు. అర్థమయ్యింది ఒక్కరికే.. అర్థమైన ఆ కళ్లల్లో ఒకలాంటి వెలుగు.
మరోరోజు. బట్టలు ఇస్త్రీ చేస్తూ, కిరణ్ కాటన్ చొక్కా జేబు దగ్గర ఓ దారపు పోగు గమనించింది నాగమణి. దానిని నోటితో తెంచే ప్రయత్నం చేసింది. అది చూసిన మంగతాయారు ఉగ్రరూపం దాల్చింది.నాగమణి చెంప ఛెళ్లు మనిపించింది.
"జేబు మీద నిప్పుల పెట్టి పెడుతున్నావా? గుండెల్లో నిప్పులు రాజేస్తున్నావా? దరిద్రపు దానా.." అంటూ, పూనకం వచ్చినట్టు ఊగిపోయింది మంగతాయారు. నాగమణి బిక్కచచ్చిపోయి బిగుసుకు పోయింది.ఇంకోరోజు. జ్యూస్ తాగుతున్న గాయత్రి చేతిలోంచి గ్లాస్ జారి కిందపడి ముక్కలయ్యింది. హాలంతా చిందర వందరగా పడి ఉన్న గాజు పెంకులను ఎత్తి, ఫ్లోర్‌ను తుడ్చే పనిలో ఉంది పెంటమ్మ.కిరణ్ సోఫాలో కూర్చొని ఎక్కడెక్కడ గాజుపెంకులు ఉన్నాయో పరీక్షగా చూస్తున్నాడు. గ్లాసు పగిలిన శబ్దానికి, హడావుడిగా పూజ ముగించుకున్న మంగతాయారు హాల్‌లోకి వచ్చింది. సోఫాలో కిరణ్.. కింద పెంటమ్మ ఉండటం ఆమె కంటపడింది. ఆ దృశ్యం ఆమెకి అస్సలు నచ్చలేదు. ఆమె కళ్లు ఎరుపెక్కాయి. పెంటమ్మ జుట్టుపట్టుకొని పైకిలేపి, చాచిపెట్టి గట్టిగా చెంపపైన కొట్టింది."హాల్‌లోకి, బెడ్ రూముల్లోకి రావద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు? ఒక్కసారి చెప్తే అర్థంకాదా? పో బయటికి" శివంగిలా గర్జించింది మంగతాయారు. ఏడుస్తూ బయటికి పరుగుతీసింది పెంటమ్మ."పాపం! పెంటమ్మదేం తప్పులేదు మ్యాగీ. నువ్వొచ్చే వరకు ఆలస్యమవుతుందని.." కిరణ్ మాట పూర్తి కాకముందే, అతని వైపు మింగేసేలా చూస్తూ అక్కడినుంచి వెళ్లిపోయింది మంగతాయారు. పెరట్లో కూర్చొని వెక్కివెక్కి ఏడ్చింది పెంటమ్మ. రామయ్య ఓదార్పుతో ఎప్పటికోకానీ తేరుకోలేదామె.ఆరోజు గాయత్రిని ఇంటికి తీసుకురావటానికి స్కూలు దగ్గకి వెళ్లాడు రామయ్య. సర"జేబు మీద నిప్పుల పెట్టి పెడుతున్నావా? గుండెల్లో నిప్పులు రాజేస్తున్నావా? దరిద్రపు దానా.." అంటూ, పూనకం పోయింది.ఇంకోరోజు. జ్యూస్ తాగుతున్న గాయత్రి చేతిలోంచి గ్లాస్ జారి కిందపడి ముక్కలయ్యింది. హాలంతా చిందర వందరగా పడి ఉన్న గాజు పెంకులను ఎత్తి, ఫ్లోర్‌ను తుడ్చే పనిలో ఉంది పెంటమ్మ.కిరణ్ సోఫాలో కూర్చొని ఎక్కడెక్కడ గాజుపెంకులు ఉన్నాయో పరీక్షగా చూస్తున్నాడు. గ్లాసు పగిలిన శబ్దానికి, హడావుడిగా పూజ ముగించుకున్న మంగతాయారు హాల్‌లోకి వచ్చింది. సోఫాలో కిరణ్.. కింద పెంటమ్మ ఉండటం ఆమె కంటపడింది. ఆ దృశ్యం ఆమెకి అస్సలు నచ్చలేదు. ఆమె కళ్లు ఎరుపెక్కాయి.ాగా తనను ఎత్తుకొని తీసుకెళ్లమని చెప్పింది గాయత్రి. పసిబిడ్డ ముచ్చట చూసి రామయ్య అతని భుజంపైన అటోకాలు, ఇటోకాలు వేసి.. అతని తలను పట్టుకొని కూర్చుంది గాయత్రి. అలాగే ఇంటివైపు నడిచాడు రామయ్య. వచ్చేపోయే వాహనాలు, పరిసరాలు చూస్తూ గాయత్రి ఎంతో సంబరపడింది. ఇల్లు దగ్గరికి వచ్చాక గాయత్రిని కిందికి దించెయ్యాలని అనుకున్నాడు రామయ్య. కానీ, అప్పటికే బిడ్డ రావడం ఆలస్యం కావటంతో రోడ్డుపైకి వచ్చింది మంగతాయారు. దూరంగా గాయత్రిని ఎత్తుకొని వస్తున్న రామయ్య కనిపించాడు."బుద్ధి ఉందానీకు? రోడ్డుమీద ఆ వేషాలేంటి? లేబర్ బుద్ధులు, లేబర్ అలవాట్లు. పాపను కిందికి దించు. ఇంకోసారి ఇలాచేస్తే తాట తీస్తా!" అంటూ, రోడ్డుమీదే కోపంతో ఊగిపోయింది.గాయత్రి పుట్టినరోజు. పట్టులంగా, పట్టు జాకెట్లో అమ్మవారి పసి రూపంలా ముద్దుగా ఉంది. కేక్ కటింగ్ పూర్తయ్యింది. గాయత్రి సంతోషాన్ని చూసి ఎంతో మురిసిపోయాడు రామయ్య. అదే వీధిలోఉన్న స్నేహితురాళ్లని భోజనానికి ఆహ్వానించటానికి బయటికి వెళ్లింది మంగతాయారు. అలాంటి అవకాశం కోసం ఎదురుచూస్తున్న గాయత్రి.. తోటపనిలో ఉన్న రామయ్య దగ్గరికి వెళ్లింది. రామయ్యకి ప్రేమగా లడ్డు తినిపించింది. రామయ్య కళ్లు తృప్తితో వెలిగిపోయాయి."అందరూ నాకు బహుమతులు ఇచ్చారు. నువ్వేమీ ఇవ్వవా?" బుంగమూతి పెట్టి అడిగింది గాయత్రి."అయ్యో.. నిజమేకదా! యాద్ మర్సినా. మాఫ్ జెయ్యి బిడ్డ. అచ్చే యేడు నీపుట్టిన రోజుకి ఈ తాత నీకు మంచి ఈనామ్ ఇస్తడు. మాట ఇస్తున్నా బిడ్డ"..గాయత్రి చేతిలో చెయ్యివేసి ప్రేమగా ప్రమాణం చేశాడు రామయ్య.
"ఓ పిచ్చితాత.. అచ్చే యేటి ముచ్చట గిప్పుడెందుకే? గీ మనమరాలికి ఓ ముద్దియ్య రాదే!" ప్రేమగా అడిగింది గాయత్రి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..